


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 12, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# గురుకులాలు... మహిళల చేతికే



- మహిళా సంఘాలకు నిర్వహణ బాధ్యతలు
- విద్యా సంస్థల్లో కాంట్రాక్టర్ల వ్యవస్థ రద్దుకు చర్యలు
- కుళ్లిన కూరగాయలతో వంట చేస్తున్నట్లు ఆరోపణలు
- అందుకే అస్వస్థతకు గురవుతున్న విద్యార్థులు!
- ఫుడ్ సప్లయ్‌లో అవాంతరాలకు చెక్ పెట్టే ఆలోచనలు
- వచ్చే ఏడాది నుంచి మహిళా సంఘాలకు అప్పగింత?
- సీఎస్ శాంతికుమారి, సెర్ప్ సీఈవో దివ్యా చర్చోపచర్చలు
- ప్రణాళికలు రూపొందిస్తున్న అధికార యంత్రాంగం
- సీఎం రేవంత్ కీలక నిర్ణయం

వివరాలు 2లో..

# సమస్యలపై గళమెత్తండి

- హామీల అమలుకు ఒత్తిడి తెండి: కెసిఆర్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతి అంశంపై పట్టు పెంచుకోండి
- ఎవరు రెచ్చగొట్టినా అస్సలు రెచ్చిపోవద్దు
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి
- నేనూ సమావేశాలకు వస్తున్నా
- బీఆర్ఎస్ పార్టీ ఎల్పీ సమావేశంలో అధినేత కేసీఆర్? దిశా నిర్దేశం



**అక్షర విజేత, హైదరాబాద్:**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్? అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పనితీరును అసెంబ్లీలో, మండలిలో ఎండగట్టాలన్నారు. తెలంగాణ భవన్?లో మంగళవారం కేసీఆర్? అధ్యక్షతన జరిగిన శాసనసభాపక్షం భేటీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ, మండలిలో పార్టీ సభ్యులు అనుసరించాల్సిన అంశంపై దిశా నిర్దేశం చేశారు. తాను కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నట్లు ఈ సందర్భంగా సభ్యులకు తెలిపారు.

-మిగతా 2లో




## ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

- 15 నుంచి ఒంటిపూట బడులు.
- ఉదయం 8నుంచి 12 గంటల 30నిమిషాల వరకు
- 23లోగా అన్ని తరగతుల వార్షిక పరీక్షలు పూర్తి చేయాలి
- జూన్ మొదటి వారంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం

వివరాలు 2లో..



# ఒక వైపు రోబోలు..మరో వైపు డాగ్స్

- టన్నెల్‌లో స్పీడ్ పెరిగిన రెస్క్యూ
- డి1, డి2 ప్రదేశాలలో అన్వేషణ
- 20 మీటర్ల దూరంలో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం

**అక్షర విజేత, అమ్రాబాద్ :**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన కార్మికుల ఆచూకీ కోసం ఒక వైపు రోబోలు.. మరో వైపు క్యాడివల్ డాగ్స్ లతో అన్వేషణకు రెస్క్యూ సిబ్బంది సిద్ధమయ్యారు. ఇప్పటికే డాగ్స్ తో వెతుకులాట ప్రారంభం కాగా ప్రస్తుతం రోబోతో ట్రయల్ రన్ నిర్వహించారు. బహుశ సాయంత్రం నుంచి రోబోలు పూర్తి స్థాయిలో రంగంలోకి దిగనున్నాయి. మద్రాస్ ఐఐటీ కి చెందిన అన్వి రోబో బృందం సహాయక చర్యలలో భాగస్వాములయ్యారు. సొరంగాల్లో చిక్కుకుపోయిన మరో ఏడుగురు ఆచూకీ కోసం వివిధ రూపాలలో అన్వేషణ కొనసాగుతోంది.

-మిగతా 2లో

# మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

**అక్షర విజేత,పోర్ట్‌లూయిస్**

ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటన కోసం మంగళవారం మారిషస్ చేరుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం భారత ప్రధానికి మారిషస్ అత్యున్నత పురస్కారం ప్రకటించారు.మోడీని గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషియన్‌తో సత్కరించారు. దీంతో మోడీ ఖాతాలో 21 అంతర్జాతీయ అవార్డు చేరినట్లయింది. మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్న తొలి భారతీయుడిగానూ మోడీ రికార్డుకెక్కారు.



## గ్రూప్ 2 పరీక్షా ఫలితాలు విడుదల

- గత ఏడాది డిసెంబర్ లో పరీక్షలు నిర్వహణ
- 783 పోస్టులకు 2.50 లక్షల మంది పోటీ

**అక్షర విజేత, హైదరాబాద్:**

ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు నేడు విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్

-మిగతా 2లో



# గద్దర్ అవార్డులు.. మార్చి 13 నుంచి దరఖాస్తులు

**అక్షర విజేత, హైదరాబాద్:**

'గద్దర్' అవార్డుల విధివిధానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ నెల 13 నుంచి గద్దర్ అవార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. ఫీచర్ ఫిల్మ్, జాతీయ సమైక్యత చిత్రం, బాలల చలనచిత్రం విభాగం, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ గద్దర్ అవార్డులను ఇవ్వనున్నారు.

# ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవుల తేదీను ప్రకటించింది.. ఈ విద్యా సంవత్సరంలో ఆఖరు రోజు ఏప్రిల్ 23 గా నిర్ణయించింది. ఏప్రిల్ 24 నుంచి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులని పేర్కొంది.. 23లోగా అన్ని తరగతుల వార్షిక పరీక్షలు పూర్తి చేయాలని విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. తిరిగి జూన్ మొదటి వారంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది..

**15 నుంచి ఒంటిపూట బడులు.**

ఎండలు మండుతున్నాయి.. రాబోయే రోజుల్లో మరింత టెంపరేచర్ పెరగనుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 15వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించింది సర్కార్. టైమింగ్స్ కూడా ప్రకటించింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని స్పష్టం చేసింది ప్రభుత్వం.కాగా, ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అవి పూర్తి అయిన తర్వాత టెన్త్ పరీక్షలు కొనసాగనున్నారు.టెన్త్ పబ్లిక్ పరీక్షలు కొనసాగే బడుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి

# గ్రూప్ 2 పరీక్షా ఫలితాలు విడుదల

విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 16,17న పరీక్షలు నిర్వహించారు. కాగా, 1363 గ్రూప్-3 పోస్టులకు సంబంధించి ఫలితాలను ఈ నెల 14న విడుదల చేయనుంది. మార్చి 17న హాస్టల్ వెల్ఫేర్, 19న ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఫలితాలను రిలీజ్ చేస్తామని టీజీపీఎస్సీ తెలిపింది.

**గ్రూప్1 మెయిన్స్ రీకౌంటింగ్‌కు 15 రోజులు గడువు**

అటు గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు నిన్న వెలువడ్డాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు నిర్వహించిన పరీక్షలకు సంబంధించి ఫలితాలను టీజీపీఎస్సీ సోమవారం ప్రకటించింది. ఫలితాలను అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో తమ వ్యక్తిగత లాగిన్‌లో చూసుకోవచ్చు. ఈనెల 16 సాయంత్రం 5గంటల వరకు అభ్యర్థులు మార్కులను చూసుకోవచ్చని, డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ తెలిపింది. రీకౌంటింగ్‌కు 15 రోజుల గడువు ఉంటుంది. దీనికోసం ప్రతి పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

# ఒక వైపు రోబోలు.. మరో వైపు డాగ్స్

**20 మీటర్ల దూరం ప్రమాదకర పరిస్థితులు**

సొరంగం లో ప్రమాదం జరిగిన చివరి ప్రదేశం అంటే 20 మీటర్ల దూరం పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని, దీంతో ఆయా ప్రదేశంలో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. ముఖ్యంగా జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ గుర్తించిన డి 1 డి2 ప్రదేశాలలో తీవ్ర అన్వేషణ కొనసాగుతోంది. సొరంగంలోకి మొదటి షిఫ్ట్ లో కేడవర డాగ్స్, రోబో ల బృందం తోపాటు 110 మంది వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది సహాయక చర్యలలో పాల్గొంటున్నారు. ప్రతికూలంగా ఉన్న చివరి ప్రదేశంలో టీబీఎం భాగాలను రైల్వే సిబ్బంది తొలగిస్తుండగా రాడ్ హెూల్ మైనర్స్ , సింగరేణి రెస్క్యూ టీమ్స్ తో కలిసి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

**మరో రెండు మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం?**

సొరంగంలో చేపడుతున్న సహాయక చర్యలు వేగవంతం కావడంతో మంగళవారం సాయంత్రం గానీ, బుధవారం వరకు మరో రెండు మృతదేహాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశంలోనే తవ్వకాలు జరుగుతున్నాయి. అదేవిధంగా తీవ్ర ఆటంకంగా ఉన్న ప్రదేశంలోకి రోబోలా సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తుండడంతో త్వరలోనే మరో రెండు మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తోంది. మనుషులు నడవలేని ప్రదేశంలోకి అనుకూల వాతావరణాన్ని కల్పించడం కోసం బొగ్గు గనుల్లో దొంగలు ఇతర సామాగ్రిని వినియోగించి సహాయక చర్యలు చేపడుతున్నారు. అడ్డంకులను అధిగమించి త్వరలోనే మరిన్ని మృతదేహాలను వెలికి తీసే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది

# సమస్యలపై గళమెత్తండి

**రెచ్చగొడితే రెచ్చిపోవద్దు.. ఆలోచించి మాట్లాడండి..**

బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బిల్లులు ప్రవేశపెట్టాలని.. ఈ నెల 6వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాటిపై తీసుకున్న చర్యలపై కేసీఆర్ పార్టీ ప్రజాప్రతినిధులకు వివరించి, అందుకు అనువైన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయరంగం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లే కార్యాచరణ, తదితర అంశాలపై కూడా మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని బీఆర్ఎస్ నేతలను కోరారు.. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతి అంశంపై పట్టు పెంచుకోవాలని సూచించారు.. ఇక సభలో ఎవరు రెచ్చగొట్టిన రెచ్చి పోవద్దన్నారు. ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**అక్షర విజేత, హైదరాబాద్:**



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో అసెంబ్లీ దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. రేపు ఉ. 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ నెల 19 లేదా 20న వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం భట్టి ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి 3 లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# గురుకులాలు... మహిళల చేతికే



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలోని చాలా గురుకులాల్లో కాంట్రాక్టర్లు కుళ్లిన కూరగాయలను సప్లయ్ చేస్తున్నారనే అపవాదు ఉంది. పాడైన ఆకు కూరలు, కూరగాయలతో వండి ఆహారాన్ని తిన్న స్టూడెంట్స్‌కి హెల్త్ ఇష్యూస్ వస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో ఆ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంటోంది. కాంట్రాక్టర్ల విధానానికి స్వస్తి పలికి.. స్థానికంగా ఉన్న మహిళా సంఘాల ద్వారా కూరగాయలు, పప్పులు, ఇతర ఆహార పదార్థాలను సరఫరా చేయించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

**ఇదే ప్రభుత్వ లక్ష్యం..**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి కూడా కూరగాయలు, పండ్లు, పప్పుల సరఫరా బాధ్యతను మహిళా సంఘాలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచనగా ఉంది. జాతీయ పౌష్టికాహార సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆహార పదార్థాలతో పాటు చిరుధాన్యాలకు ప్రాధాన్యమిస్తారు.

**గతంలోనే అమలు చేసిన దివ్యా దేవరాజన్..**

సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసినప్పుడు.. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలకు మహిళా సంఘాల ద్వారా చిరుధాన్యాల ఆహారాన్ని పంపిణీ చేయించారు. ఇదే తరహాలో గురుకులాలు, వసతిగృహాలు, పాఠశాలలకు కూడా అందించేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు.

**రైతులకూ ఎంతో మేలు..**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పండించే కందులు, వేరుశనగకు సరైన ధరలు రావడం లేదు. కూరగాయలనూ రైతులు తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తోంది. వాటిని మహిళా సంఘాలు కొనుగోలు చేయడంతో రైతులకు కూడా గిట్టుబాటు ధరలు వచ్చే అవకాశం ఉంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని గురుకులాలు, వసతిగృహాలు, పాఠశాలలు, వాటిలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మహిళా సంఘాలను ఎంపిక చేసి.. సరుకుల సరఫరా బాధ్యతలను అప్పగించేందుకు వీలుగా సెర్ప్ ప్రణాళిక రూపొందిస్తోంది..

**నెలాఖరులోగా నిర్ణయం..**

2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలతో గురుకులాలను రన్ చేయాలని, ఒకేసారి రాష్ట్రం అంతా ప్రారంభించాలా.. లేకుంటే దశలవారీగా చేపట్టాలా అనే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఈ కొత్త కార్యక్రమం రూపకల్పన కోసం త్వరలో సీఎస్ శాంతికుమారి అధ్యక్షతన సెర్ప్ సీఈవో, అన్ని గురుకుల విద్యాలయాల సంస్థలు, విద్యాశాఖ కార్యదర్శులతో సమావేశం జరగనుంది. దీనిపై మార్చి నెలాఖరులోగా ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వడానికి సెర్ప్ కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం అమలైతే అటు మహిళలకు, ఇటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పరిశీలకులు అంటున్నారు.



# ఏడుపాయల వనదుర్గాభవానీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పాపన్నపేట ప్రెస్ క్లబ్

## ప్రెస్ క్లబ్ బాధ్యులను సన్మానించిన ఆలయ ఈఓ- అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్



**అక్షరవిజేత,పాపన్నపేట**

సమస్థానం పాపన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ మంగళవారం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన విశేష పూజల అనంతరం ఆలయ పూజారులు అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు.ఆలయ మర్యాదలతో ఆలయ ఈఓ చంద్రశేఖర్ నూతనంగా ఎన్నికయిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి మోహన్ రాజు, ప్రధానకార్యదర్శి భాస్కర్, కోశాధికారి కల్లేటి సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు పి శ్యాంసుందర్, బి సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు టి శివచరణ్ సింగ్, బి దుర్గాప్రసాద్,సలహాదారులుగా బి నాగరాజు,మిన్ పూర్ శ్రీనివాస్, నవాత్ బాలకిషన్, అంతు నర్సింలు,పి సుమన్, కార్యవర్గ సభ్యులుగా బాలరాజ్,అంతు శ్రీనివాస్,జగదీష్, పి శ్రీనివాస్,మల్లేశం లను బాధ్యులను సన్మానించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారీ, జర్నలిస్టుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నాగరాజు లు తదితరులు హాజరవగా పలువురు నూతన కమిటీని ముఖ్య అతిథులను ఈఓ చంద్రశేఖర్ పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



# పసుపు ధరపై జిల్లాలో రైతులు ఆందోళన చెందవద్దు

## నుడా చైర్మన్ కేశ వేణు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

గత మూడు నాలుగు రోజులుగా పసుపు ధరపై జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారని, పసుపు కొనుగోళ్లకు ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్ ను కోరామని, ప్రత్యేకాధికారిని నియమించి రైతులకు న్యాయం చేస్తామని ఆందోళన చెందొద్దని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నుడా చైర్మన్ కేశ వేణు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. పసుపు ధర పెరిగిన సమయంలో అది కేంద్ర ప్రభుత్వ గొప్పతనమని, ఎగుమతులు చేపట్టడం ద్వారా ధర పెరిగిందని గొప్పలు చెప్పుకున్న ఎంపీ అర్వింద్, ప్రస్తుతం ధర తగ్గినా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పసుపు బోర్డు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకునే ఎంపి అర్వింద్, నిజామాబాద్ లో పసుపు పండిస్తే బోర్డును ఢిల్లీలో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే పసుపు బోర్డును నిజామాబాద్ లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పసుపు ధర ఎందుకు తగ్గిందో చెప్పాల్సిన బాధ్యత జాతీయ పసుపు బోర్డు చైర్మన్, ఎంపీపై ఉందన్నారు. పసుపు రైతుల సమస్యల పరిష్కారం కోసం తామెల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో నిరుద్యోగులు, ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ అండగా నిలిచినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడం నిరాశకు గురి చేసిందని మోహన్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత 56వేల



ఉద్యోగాలు ఇచ్చినా పట్టభద్రులు తమకు ఓటెందుకు వేయలేదో అర్థం కావడం లేదని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై జిల్లా కాంగ్రెస్ నాయకులందరం కలిసి సమీక్షిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు గోపి, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,బింగి శుభం, సాయి కిరణ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు నష్టపరిహారమైన ఇవ్వండి

### నీళ్లు ఇవ్వలేదు
### యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి



అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరానికి 20 వేల రూపాయలు చొప్పున పంట నష్టపరిహారం రైతులకు అందించాలని యువజన నాయకులు నిమ్మ నిఖిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన పంట పొలాల రైతంగానికి నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ష కాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్వతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు ఇప్పుడు యాసంగికి నీళ్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంతంతమాత్రంగానే ఉందన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

# ట్రిబుల్ వన్ జీవోకు తోట్లు

### అనుమతులు లేకుండా అక్రమ సెల్లార్ తో భవన నిర్మాణం
### చోద్యం చూస్తున్న ఆయిలా అధికారులు



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ కటేదన్ పారిశ్రామికవాడలో ట్రిబుల్ వన్ జీవో కు తూట్లు పొడుస్తూ ఏకంగా సెల్లార్తో కూడిన భవన నిర్మాణం చేపడుతున్న అటువైపు ఆయిలా అధికారులు కన్నేత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం కాటేదాన్ పారిశ్రామిక వాడల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదు.అయినా అధికారులను ప్రసన్నం చేసుకుని ఓ బిల్డర్ భారీ భవన నిర్మాణానికి పూనుకున్నాడు.ఈ భవన నిర్మాణానికి ట్రిబుల్ వన్ జీవో నిబంధనలు వర్తించవా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆయిలా అధికారులకు పలుమార్లు ఫోన్ చేసి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా వారు ఫోన్ తీసి సమాధానం ఇచ్చిన దాఖలాలు లేవని అధికారులపై స్థానికులు ఆగ్రహం చేస్తున్నారు. సామాన్యులకే నా ప్రభుత్వ నిబంధనలు బడాబాబులకు వర్తించవా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడవకుండ ఆయిలా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# ఉచిత పశు వైద్య శిబిరం

అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండల పరిధిలోని కున్సి,ఆనంపల్లి, గ్రామంలో ఎచ్ ఆర్ డీపి ఫౌండేషన్, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా కలసి ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో గొర్రెలకు, మేకలకు, నట్టల నివారణ మందులు, జనరల్ చెక్అప్ పరీక్షలు నిర్వహించామని పశువుల డాక్టర్ రమణ సిద్ధార్థ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లింగప్ప,ఎచ్ ఆర్ డీపి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# గొట్టిముక్కల గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

- విశ్వానికే నాయకుడు బాబా సాహెబ్ అంబేద్కర్
- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్
- ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు.సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్, కట్టొచ్చాడు ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మహరాజ్ మాట్లాడుతూ,యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని,ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు.డాక్టర్ అంబెద్కర్ రాజ్యాంగం రూప కల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు.ప్రకృతి కవి,కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ,గ్రామాలలోని ప్రజలు అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.అంబెద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు.అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు.ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని,కానీ మన దేశంలో సారవంతమైన నేలలు,భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది.దానికి ముఖ్య కారణం కులమే అన్నారు.ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు.దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని,కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు.తనకు ఇంటి పేరు ఉండదని,ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి,మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు.కుల పిచ్చి ఉండొద్దని,ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు.బాబా సాహెబ్ అంబెద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు.కులం పునాదుల పై జాతిని,నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు.మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,కెవిపిఎస్ నాయకులు మహిపాల్,దళిత సంఘాల నాయకులు మల్లేశం,దానయ్య, విజయేందర్,బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామస్తులు ఆర్ .వెంకటేష్,ఆర్ సురేష్,బి.కుమార్,సహదేవ్,జె నర్సింహులు, యాదగిరి,రాందాస్, తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది

- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల జోలికి వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు
- ఏది సాధించాలన్నా విద్యార్థి దశకీలకం
- ఇష్టపడి కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి
- మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యం
- నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



అక్షర విజేత సిద్ధిపేట

ఏసిపి మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలిసి ఉండాలని బాలికల మహిళల రక్షణ గురించితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోచట్టాలు చేయడం జరిగిందనితెలిపారు. మరియు మహిళలు బాలికలు కష్టపడి చదివి ఎన్నో ఉన్నత స్థానాల్లో స్థిరపడుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని చదవాలని సూచించారు సమాజంలో మగవారితో పోటీపడి ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.చక్కగా చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడంజరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తుల కు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు.షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో ఆర్టీసీ బస్ లలో,బస్ స్టాండ్ లలో,సినిమా హాల్ లు, స్కూల్స్,కళాశాలలు,ఇతర ముఖ్యమైన ప్రాంతాల లో అతికించబడి ఉంటాయని జిల్లా లో ఎవరైనా బాధిత మహిళలు షీ టీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం. ద్వారా హెచ్ టి టి పి ఎస్//క్యూఆర్//టీఎస్ పోలీస్.గౌట్ ఇన్ అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవు తుంది. అందులోని పేరు,లొకేషన్ తదితర వివరాల ను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టవేర్ ఐటీ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే ఐటీ సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదు లను స్వీకరించి ఆలొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయ డం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకం గా వెంబడించిన వెంటనే 100, 112, 1098, షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435 హైదరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 9440700 906,040-27852246 ఫోన్ చేసినచో మరియు ఫేస్ బుక్,సిద్దిపేట షీ టీం మెయిల్, సిద్దిపేట షీ టీం.జిమెయిల్ కం,సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.



# కంప్యూటర్ ల్యాబ్,& సైన్స్ ల్యాబ్ &రోబోటిక్ ల్యాబ్‌లను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**అక్షర విజేత సిద్ధిపేట**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్ఫినేటివ్ విద్యా ఫౌండేషన్ సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ %ం% సైన్స్ ల్యాబ్ %ం% రోబోటిక్ ల్యాబ్ లను ప్రారంభించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డీపీవో దేవకి,ఆర్డీవో రామ్మూర్తి , ఎంఈవో పద్మయ్య , ఇన్ఫినెటివ్ విద్యా ఫౌండేషన్ కృష్ణా రెడ్డి, తదితరులు స్కూల్ లో డ్రింకింగ్ వాటర్ %ం% అదనంగా రెండు తరగతి గదులు %ం% స్పోర్ట్స్ మెటీరియల్ అవసరముందని మంత్రి దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థులు గ్రామంలో ప్రైవేట్ స్కూల్ బస్సులు బంద్ చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా గ్రామాల్లో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి అని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీరు కష్టపడి చదువుకుంటే మీకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలి గ్రామ పెద్దలు, టీచర్లు అందరూ ఉన్నారు బయటి ప్రైవేట్ బస్సులు బంద్ అయితే విద్యార్థులు అంత ఇక్కడే చదివితే క్లాస్ రూం లు ,డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ ,ప్రైవేట్ స్కూల్ లో ఏమున్నాయో అంతకు మించి ఇక్కడ ఏర్పాటు చేస్తాం. ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలో అవగాహన చేయాలి

మీ ప్రతిభ ను ఉపయోగించుకొని చొరవ తీసుకొని విద్యార్థుల పై శ్రద్ధ పెట్టండి సక్సెస్ ఫుల్ స్కూల్ గా ముందుకు పోతుంది మా టీచర్లు 30 ఏళ్ల క్రితం చెప్పిన వారి పేర్లు కూడా మేము మర్చిపోలేదు.ఇక్కడ ప్లే గ్రౌండ్ లో అన్ని గేమ్స్ ఉంటాయి,సైన్స్ ల్యాబ్ ,కంప్యూటర్,రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేశాం.లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ లు ఉంటాయి అందరూ ఆడాలి.

# సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోటి తలంబ్రాల దీక్ష

**200 మంది భక్తులు గోటితో వడ్లను ఒలిచారు**
**రామయ్య కళ్యాణానికి మా తలంబ్రాలు మా అదృష్టం**
**అద్భుత కార్యక్రమం చేపట్టిన రామకోటి రామరాజును సన్మానించారు**





**అక్షర విజేత గజ్వేల్:**

శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషిని గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రోజు సిద్దిపేటలోని గణేష్ నగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష ఘనంగా నిర్వహించారు. ఇందులో 200 మంది భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు కి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పెందోటి శ్రీనివాస్, చంద్రమౌళి, రవి, వెంకటేష్, అర్చకులు వెంకటరమణచారి, సీతారామాంజనేయ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలల కన్నా ఖైదీలను ఉంచే కారాగారాలే నయం





**అక్షర విజేత సిద్ధిపేట**

యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సిద్దిపేట కేసీఆర్ నగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ,ఉర్దూ మరియు ఉన్నత పాఠశాలల సందర్శన భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ లలో గుండ్ల చెరువు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల మరియు ఉర్దూ పాఠశాల అలాగే అక్కనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడిగందుల రవి, చంద్లాపురం మధులు మాట్లాడుతూ ఖైదీలను ఉంచే కారాగారాలన్న వీటికంటే విశాలంగా మరియు వెంటిలేషన్ తో ఉంటుంది కానీ చదువుకునే విద్యార్థులు, రేపటి పౌరులు నేడు చదువుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్న పరిస్థితి కెసిఆర్ నగర్లో కనిపిస్తుంది.ప్రైమరీ పాఠశాలలో 150 మంది విద్యార్థులు చదువుతుండగా ఉన్నత పాఠశాలలో హైస్కూల్లో 200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు కానీ వారికి కేటాయించిన తరగతుల్లో కేవలం 20 మంది మాత్రమే కూర్చోవడానికి సరిపడా స్థలం ఉంది. క్లాస్ రూమ్లలో కనీసం కరెంట్ సప్లై లేదు,ఫ్యాన్లు లేవు,లైట్లు లేవు, బెంచీలు లేవు. అమ్మాయిలకు అరకొర బాత్రూంలు ఉన్నాయి కానీ అబ్బాయిలకు ఒక్క బాత్రూం కూడా లేకపోవడం వల్ల వాళ్లు రోడ్లపైకి వెళ్లే పరిస్థితి నెలకొంది. వర్షం పడ్డ, ఎండ కొట్టినా కూడా బయటే ఉండి మధ్యాహ్న భోజనాన్ని తినే పరిస్థితి వారికి కనీసం రేకులతో నిర్మించిన డైనింగ్ హాల్ లేదు, వంట వండటానికి మధ్యాహ్న భోజన కార్మికులు ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ వంట చేసే పరిస్థితి ఉంది. విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ లేదు, ఈ పాఠశాలలు పూర్తిగా ప్రజల కోసం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ లలో నడుస్తున్నాయి. దీనివల్ల విద్యార్థులు వెంటిలేషన్ లేకపోవడం వల్ల కరెంటు సప్లై కూడా లేకపోవడం వల్ల బోర్డు మీద రాసేవి కూడా కనపడనంత చీకటిగా ఆ రూములు ఉన్నాయి. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు కట్టించడానికి నిధులు కేటాయించారు కానీ విద్యార్థుల చదువు కోసం సొంత పాఠశాలలను కట్టించకపోవడం అనేది చాలా బాధాకరం. విద్యార్థులు రావట్లేదని ప్రభుత్వ పాఠశాలను మూసివేయడం ఒక పరిస్థితి అయితే విద్యార్థులు వచ్చినా కూడా ఇందులో కూర్చోవడానికి కూడా స్థలం లేదు అని ఆ విద్యార్థులను వెనక్కి పంపే పరిస్థితి ఈ. కే సీ ఆర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కనబడుతుంది.
గతంలో కలెక్టర్, డీఈఓ వచ్చి చూసారు కానీ సరిపడా నిధులు లేకపోవడం వల్ల సొంత భవనాల నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాలేదు . ఇటువంటి దయనీయమైన, దారుణమైన పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు నడవడం అనేది రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా నిలుస్తుంది కాబట్టి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ గారు, స్థానిక జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ యొక్క విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా వారికి సొంతభవనాలను నిర్మిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రోడ్ల మీదే కూర్చొని చదువుకునే కార్యక్రమాలను చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వినయ్,శ్రావణ్,రాజు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి గ్రామం ప్రతి పల్లె మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**



**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్దిపేట నియోజకవర్గం సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో సీసీ రోడ్లు మరియు డ్రెయిన్స్ పనులు ప్రారంభించిన సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ వెంకటాపూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పతకం ద్వారా 15 లక్షల తో సీసీ రోడ్లు కు, ఎస్ డి ఎఫ్ ద్వారా 6 లక్షల తో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ గ్రామానికి చెందిన కుర్మా సంఘం వారు నిర్మిస్తున్న బీరప్ప గుడి నీ సందర్శించి గుడి నిర్మాణం కు నిధులు కేటాయిస్తమని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ యూత్ ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం అంజి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రిక్కల మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్గయ్య, రెడ్డి సంఘ శాఖ అధ్యక్షుడు ముత్యాల రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచులు ముత్యాల దేవేందర్ రెడ్డి, రాజ్మహ్మద్, పాల్గొన్నారు.

# మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పోలీసుల పాత్ర కీలకం

**ఏసీపీ పురుషోత్తం రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్ :**

సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు రూపుమాపే జర్నలిస్టులు బాధ్యతగల జర్నలిస్టులు ఆని మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు పోలీసుల పాత్ర కీలకమని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని ఏసిపి కార్యాలయంలో ఏసిపి పురుషోత్తం రెడ్డికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీ క్యాలెండర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అందించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ సమాజంలో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని రూపుమాపేందుకు పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. చట్టం పరిధిలో ప్రజలు పనిచేయాలని మద్యం మాదకద్రవ్యాలు పేకాట గొడవలు లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండి మెరుగైన సమాజ నిర్మాణంలో పౌరులందరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసులు రక్షణ కవచంగా నిరంతరం పనిచేస్తున్నారని దానికి జర్నలిస్టులో బాధ్యతగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకువచ్చి మెరుగైన సమాజంలో తమ వంతు కృషి చేస్తున్నారని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు విద్యపై తమ దృష్టి సాధించి ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని విద్యతోటే మెరుగైన సమాజానికి బాటలు పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మహేందర్ రెడ్డి జర్నలిస్ట్ లు గుడాల శేఖర్, ఎల్లం రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిజెపి పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని వెల్చాల్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దింటి నవీన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహిమగల దేవుడని, భక్తుల కోరికలను తప్పక తీరుస్తాడని అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వారిలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, బిజెపి పార్టీ బూత్ ప్రెసిడెంట్ మహేష్, బాలు, దామోదర్, వెల్చాల్ గ్రామ యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, పరశురాం, భుజంగం, లక్ష్మణ్, శ్రీశైలం, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కమనీయం, రమణీయం, కన్నుల పండుగ, అంగరంగ వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం



**అక్షర విజేత, రాయికల్ :**

వినావెంకటేశంననాదో !నానాధః సదావెంకటేశం స్మరామి ,స్మరామి హరేవెంకటేశం! ప్రయచ్చ ప్రయాచ్చ స్మరిస్తూ నిత్యం కొలిచే శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి కళ్యాణ కార్యక్రమాన్నిఇటిక్యాల గ్రామంలో నిర్వహించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ కోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, పాల్గుణమాసం, శుక్లపక్ష ద్వాదశి మంగళవారం నాడు (11 ఫిబ్రవరి 2025) ఆలయంలో పచ్చని తోరణాలు, మంగళ వాయిద్యాల, భజనలతో మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గోవిందా! గోవిందా!, జై శ్రీమన్నారాయణ! జై శ్రీమన్నారాయణ! స్మరిస్తుండగా సుముహూర్తాన వేదమంత్రోచ్చారణలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగానాణేములు, తులసిదళాలతో శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామికి తులాభారము జరిపినారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామివారికి మ్రొక్కులు చెల్లించుకుని, ఫలం,పుష్పం శ్రీ జగన్నాథునికి సమర్పించుకున్నారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అర్చకులు అందజేశారు. భక్తులు ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి సేవలో బోడుగంమల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, సామల్లవేణు, అన్నపురం చిన్న లింబాద్రిగౌడ్,రఘునాథచార్యులు, కనపర్తి శ్రీనివాస్,గంగాధర్,గ్రామపెద్దలు రాజకీయనాయకులు, ఎక్కువ సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## నూతన అసిస్టెంట్ కమిషనర్ ఏసీపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర విజేత సిద్ధిపేట**

హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఏసీపి కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యక్రమంలో ఎం. రమేష్ ఐపీఎస్.ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్. సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఐపీఎస్, హుస్నాబాద్ ఏసీపి సతీష్, మరియు పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆరె కటిక యువసేన ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఆరె కటిక యువసేన ఆధ్వర్యంలో కుల సంఘం సమస్యలు పరిష్కారానికి చలో హైదరాబాద్ వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర ఆరెకటికల మహాసభకు ఆరే కటిక సామాజికంగా, రాజకీయంగా ఉపాధి అవకాశాలు లేక కొట్టిమిట్టాడుతున్నా కుల బంధువల సమస్యల పరిష్కారానికై చర్యల గురించి మనం చేసే పోరాటల్లో పరస్పర మద్దతు చేసుకుంటూ కుల అభివృద్ధికి దోహదపడుదాం అనే సంకల్పంతో ఆరె కటిక యువసేన - నిజామాబాద్. (కసాబ్ గల్లి ఛ రాజా గణేష్ ఉత్సవ సమితి) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ తరలి వెళ్లారు.



# శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ... సిద్దిపేట జిల్లా అందత్వ నివారణ కార్యక్రమం




**అక్షర విజేత సిద్ధిపేట**

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం స్కూల్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రాం %ఽ% శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అందత్వ నివారణ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట క్యాంప్ లో 304 మందికి స్క్రీనింగ్ చేయగా 129 మందికి ఆపరేషన్ అవసరం కాగా 72 మంది సెలెక్ట్ అయ్యారు.52 మందికి మంగళవారం రోజు ,వచ్చే వారం మిగిలిన వారికి ఆపరేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ,డిఎంహెచ్ వో పల్వాన్,ఆర్డీవో రామ్మూర్తి ఇతర అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శంకర కంటి ఆసుపత్రి అక్కన్నపేట్ లో క్యాంప్ ఏర్పాటు చేసి 309 మంది పరీక్షలు నిర్వహించి 129 మందికి ఆపరేషన్ చేస్తున్నారు అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి గతంలో పెద్దవారికే కంటి అద్దాలు వచ్చేవి ఇప్పుడు చిన్న పిల్లలకు కూడా వస్తున్నాయి ఆకు కూరలు మంచిగా తినాలి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చేసి ఉచిత మందులు ఇస్తున్నారు ఆరోగ్యాన్ని అందరూ మీకు మీరే కాపాడుకోవాలి శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ పెట్టడం వారిని అభినందనలు మనం కళ్ళతో స్వేచ్ఛగా విక్షిస్తున్నం కళ్ళకు ప్రమాదం వస్తుంది అంటే మనం జాగ్రత్తగా ఉండాలి.ప్రెగ్నెన్సీ సమయంలో మంచి ఆహారం తీసుకోవాల్సి ఉంటుందిముందు జాగ్రత్తచర్యలు చేపట్టాలి.గతంలో న్యాచురల్ ఫుడ్ తీసుకునేది ఇప్పుడు అంతా ఫర్టైలజర్ ఫుడ్ అని అన్నారు.



# శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్యాషన్ షో సెలబ్రేషన్స్




**అక్షర విజేత గజ్వేల్ :**

జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో నర్సరీ ఎల్కేజీ యూకేజీ నుండి పదవ తరగతి విద్యార్థులకు కిడ్స్ ఫైర్ ఫ్యాషన్ షో, సెలబ్రేషన్స్ ను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ వస్త్రాలు ధరించి అల్లరించారు.చిన్నారుల అవసరాలకు అనుగుణంగా సంప్రదాయ దుస్తులతో పాటు పాశ్చాత్య డిజైన్లతో రూపొందించిన వస్త్రాలతో ప్రదర్శన నిర్వహించారు.

సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి రూపొందించిన వస్త్రాలతో ఉత్తేజపరుస్తూ శోభాయమానంగా తీర్చిదిద్దారు.

యూకేజీ ఎల్కేజీ నర్సరీ చిన్నారులు ఆటపాటల డాన్సులతో చిందులు వేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల




ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులలో చదువు యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ ,వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహింస్తూన్నట్లు చెప్పారు. వారి ప్రగతికి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసినట్లు అవుతుందని వారు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పాఠశాలలో ఫ్యాషన్ షోలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించవచ్చు అని వారికి ఆసక్తికరమైన అనుభవాన్ని కలిగించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**అక్షర విజేత: చిగురుమామిడి:**

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ డిజిటల్ సర్వీసేస్,డిజిటల్ లావాదేవులపై మంగళవారం రీజినల్ మేనేజర్ బడుగు బాలనాగు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. ఆన్లైన్ ద్వారా బ్యాంకు పొదుపులు, విత్ డ్రా లు, ఫోన్ పే, గూగుల్ పే వంటి లావాదేవీల పై ఖాతాదారులు వివరించారు. ప్రతి ఒక్కరూ ఏటీఎం మొబైల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు సైబర్ నేరగాళ్ల నుండి ఫోన్లు చేస్తూ బ్యాంకు మేనేజర్ నుండి ఫోన్ చేస్తున్నామని మీయొక్క పిన్ నెంబర్ చెప్పాలని ఫోన్ వస్తే అలాంటివి ఎవరూ కూడా నమ్మకూడదు అని బ్యాంకు నుండి ఖాతాదారులకి అలాంటి ఫోన్లు రావు అని తెలిపారు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులు పెట్టుబడులు పెట్టాలని,




నమ్మకమైన బ్యాంకుగా ప్రజలు గుర్తింపు పొందిందని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో వ్యవసాయ మాడిగేజ్ లోన్ లతో పాటు హౌసింగ్ లోన్ కూడా ఇస్తున్నామనీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంబి వి.వి కృష్ణ, ఇందుర్తి బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ అతుల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుమంత్ ,లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు గాదే రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, సిఏలు బుర్ర శోభ కత్తి రమాదేవి లక్ష్మి బ్యాంక్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు ఖాతాదారులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులకు టీ షర్ట్లు అందజేత



అక్షర విజేత, గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి ఆలయంలో మంగళవారం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్య ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో ప్రతిరోజు పనిచేస్తున్న కమిటీ సభ్యులకి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామివారి చిత్రపటాన్ని ముద్రించిన టీ షర్ట్ లను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకి అందజేశారు. అదేవిధంగా యాజమాన్యానికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య బృందానికి ఆలయ కమిటీ సభ్యులు బందారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్, బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, పాండవుల భద్రయ్య, బటిక స్వామి, దెయ్యాల భద్రయ్య వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ దీక్ష మాల ధరించడం గొప్పవరం




అక్షర విజేత గరిడేపల్లి

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా" బీఆర్ అంబేద్కర్ దీక్ష మాల ధరించడం గొప్పవరం అని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ అన్నారు.గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో తెలంగాణ మాదిగ జేఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు పూలే,అంబేద్కర్ ఆశయ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వాది నందిపాటి నరహరి దీక్ష మాల ధరించగా గ్రామంలో యువకులంతా ఆయనకు మద్దతును ఇస్తూ పూల మాల వేసి భారత రాజ్యాంగాన్ని అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ప్రతి మనిషికి కుల ,మత ,ధనిక ,పేద లింగ భేదం లేకుండా సమాన హక్కులు ఉండా లని పోరాడి ఆ హక్కులను సాధించడంలో రాజ్యాంగ రచనం ద్వారా ఆయన సఫలీకృతుడు అయ్యారని అన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిని రాంమూర్తి,మిడిషెనమెట్ల కేశవ్, రామ్ మధు,కుర్రి శివ,నందిపాటి రమేష్,సతీష్, నవీన్,నాగరాజు,పల్లి లిను,ఎస్కే గౌస్,రాజేష్,భిక్షం,వీరబాబు,ఘని, వాసు, రవి, ఏసు,లింగస్వామి,శ్రవణ్, నరేష్, సందీప్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 08, మందికి రూ.10,000/- వేల జరిమానా

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 1,000/- జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా,8 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి 10,000/- వేల రూపాయల జరిమాన విధించారు. ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు.మూడు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు ఎర్ర రాజు తండ్రి నర్సయ్య లింగారెడ్డిపల్లి గ్రామం, మండలం సిద్దిపేట.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## డీఎల్పీవోకు సన్మానం

అక్షరవిజేత మామడ:



మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్మల్ డివిజనల్ పంచాయతీ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అజీజ్ ఖాన్ ను ఎంపీవో గంగ సాగర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఇదివరకు నిర్మల్ డీఎల్పివోగా పనిచేసిన రమేశ్ ఆదిలాబాద్ బదిలీ కావడంతో సారంగాపూర్ ఎంపీవోగా పని చేస్తున్న అజీజ్ ఖాన్ డీఎల్పివో బాధ్యతలు తీసుకున్నారు.

# వరుస దొంగతనాలకు అడ్డుకట్ట గరిడేపల్లి పోలీసులు

అక్షర విజేత గరిడేపల్లి




గత ఫిబ్రవరి నెలలో గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు పి ఎస్ ల పరిధిలో వరుస దొంగతాలకు పాల్పడ్డ ఇద్దరు అంత రాష్ట్ర దొంగలను, ఒక బంగారం రిసివర్ ను అరెస్టు చేసిన గరిడేపల్లి పోలీస్.

బి ఎన్ ఎస్ చట్టాల ప్రకారం వ్యవస్థీకృత నేరాల సెక్షన్ క్రింద కేసులు నమోదు.

?3.5 లక్షల విలువగల 7.3 తులాల భంగారం, రూ.87 వేల నగదు మరియు 3 సెల్ ఫోన్స్, 1 బైక్ స్వాదినం చేసుకున్నా గరిడేపల్లి పోలీసులు.

జిల్లా పోలీస్ కార్యాలయం నందు అధనపు ఎస్ పి నాగేశ్వరావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమంధ రాజు లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

కోదాడ డివిజన్ పరిధిలో గత నెలలో జరిగిన వరస దొంగతానాలపై అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, వనరుల సమాచారంతో అధికారుల పర్యవేక్షణలో హుజూర్ నగర్ సర్కిల్ సీఐ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్ ఐ నరేశ్, నేరేడుచర్ల ఎస్సై రవీందర్ మరియు టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది బాగా వర్క్ చేసి దొంగలను పట్టుకోవడం జరిగినది అని ఎస్పీ గారు తెలిపినారు. ప్రజలు గృహాలను వదిలి దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి, విలువైన వస్తువులు ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాల అని అన్నారు. సామాజిక భద్రతలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి అన్నారు. అపార్ట్మెంట్స్, దుకాణా సముదాయాలు, నివాస గృహాల కు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గరిడేపల్లి పి ఎస్

%జ=.చీ.39/2025 ఖ/ం 331 (4), 305, 111 (6), 316 (2) దీచీ ాఖీ

%గరిడేపల్లి పోలీసు అరెస్ట్ చేసిన నిందితులు :

ఏ -1) చిల్లర సురేష్ ఏ చల్లా సురేష్, వయసు: 38 సం.రాలు, వృత్తి: టైల్స్ వర్కర్ /ఓ అమరావతి రోడ్, శారద కాలనీ, %ఎ.చీశీ%. 26, లైన్, గోరెంట్ల, గుంటూర్ పట్టణం మరియు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, ఏ -2) బత్తుల రాజు, వయసు: 32 సం.రాలు, వృత్తి: సుతారి మేస్త్రి, ర్ /ఓ ఇబ్రహీంపట్నం, కొత్తగేట్, ప్రభుత్వ పాఠశాల రోడ్,విజయవాడ,యన్ టీ ఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం,

ఏ -3 (రిసీవర్) చింత నాగేశ్వరావు, వయసు: 43 సం.రాలు, వృత్తి: ప్లంబర్ వర్కర్ /ఓ కలెక్టర్ కాంపౌండ్, ర్ %ఢ%బి క్వార్టర్, గుంటూరు పట్టణం,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

నిందితులు ఏ 1, ఏ 2 ఇద్దరు కలిసి వ్యవస్థీకృతంగా దొంగతనాలకు పాల్పడుతూ తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిపూట పగటిపూట ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదు ఆభరణాలు దొంగలిస్తుంటారు.

గరిడేపల్లి పి యస్ పరిధిలో రెండు పగటి పూట, ఒకటి రాత్రి పూట దొంగతనం కేసు, పాలకవీడు లో రెండు పగటి పూట దొంగతనం కేసు, నేరేడుచర్ల పి యస్ పరిధిలో ఒక పగటి పూట దొంగతనం కేసు లను ఛేదించిన గరిడేపల్లి పోలీసులు.

స్వాదిన వివరాలు : 3. 5 లక్షల విలువగల 7.3 తులాల బంగారం, రూ.87 వేల నగరు రికవరీ.

**కేసు వివరాలు :**

ఈరోజు అనగా తేది 11.03.2025 తెల్లవారుజామున 03.00 గంటల సమయమున గరిడేపల్లి యస్. ఐ తమ సిబ్బంది తో కలిసి మండలకేంద్రం పొనుగోడు ఎక్స్ రోడ్డు వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు పుల్సార్ బండి నంబర్. ఏపీ 07%ఞ%7531 పై అనుమానాస్పదంగా పోలీసు వారిని చూసి వారు తమ బైక్ ను వెనుకకు తిప్పి పారిపోతుండగా గుర్తించి వారిని పట్టుబడి చేసి తనికి చేయగా వారి వద్ద దొంగతనం చేయబడిన బంగారపు వస్తువులు మరియు కొంత నగదు లభించినవి. వారిని విచారించగా అట్టి సొమ్ము దొంగతనం చేసిన సొత్తుగా ఒప్పుకున్నారు. అట్టి సొమ్మును తాకట్టు/అమ్ముటకు గాను సూర్యపేట వెళు ్ళతునట్లు తెలిపినారు.

ఏ 1 చిల్లర నరేశ్, ఏ 2 బత్తుల రాజు ఇద్దరు వ్యక్తులు కలసి మూకుమ్మడిగా/వ్యవస్థీకృతంగా ఏర్పడి దొంగతనాలు చేయగా వచ్చిన డబ్బులను సమానంగా పంచుకుంటారు మరియు అమాయక ప్రజల ఇండ్లలో దొంగతనాలు చేసి అక్రమముగా బంగారం, వెండి, డబ్బులు సంపాదించాలని నిర్ణయం తీసుకొని తేదీ. 21.02.2025 రోజు గరిడేపల్లి మండలం, నేరేడుచర్ల, పాలకవీడు మండలంలలో తాళం వేసి ఉన్న ఇళ్ళలో ప్రధాన డోర్ లాక్ పగుల గొట్టి మరియు ఇంటిలోకి వెళ్ళి బీరువా లు పగులగొట్టి బంగారం, వెండి, డబ్బులు దొంగిలించి వరస దొంగతనాలకు పాల్పడడం జరిగింది. దొంగిలించిన కొంత బంగారం మరియు డబ్బులను గుంటూర్ కు చెందిన చింత నాగేశ్వరావు కు బంగారం కుదువ పెట్టమని ఇవ్వడం జరిగింది. ఇట్టి వ్యక్తులపై గరిడేపల్లి పి యస్ పరిధిలో మూడు కేస్ లు, నేరేడుచర్ల పి యస్ పరిధిలో ఒక కేస్, పాలకవీడు పి యస్ పరిధిలో రెండు కేస్ లు నమోదు కావడం జరిగింది. ఏ 1 ఏ 2 లు వారి వద్ద ఉన్న బంగారం తాకట్టు పెట్టడానికి పల్సర్ బైక్ పై వెళుతుండగా పట్టుకోవడం జరిగినది వారి నుండి దొంగతానానికి ఉపయోగించే ఇనుప రాడ్డు, గ్లౌస్ లు, తప్పుడు నెంబర్ ప్లేట్, కలిగి ఉండగా అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది తదుపరి వారి ఒప్పుకోలు అనంతరం రిసీవర్ చింత నాగేశ్వరావు ను గుంటూర్ లో పట్టుబడి చేసి వారి నుండి మొత్తం మూడు సెల్ ఫోన్ లు పైన తెల్పబడిన సొత్తుకు సంబందించి సుమారు 7.3 తులాల బంగారం మరియు %=ం%.87,000/- రూపాయల నగదు ను పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకుని మొత్తం ఆరు కేస్ లలో రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.

ప్రధాన నిందితుడు ఏ -1 చల్లా సురేష్, పై రెండు తెలుగు రాష్టాలలో మొత్తం 64 కేస్ లు (గుంటూర్ జిల్లా, బాపట్ల జిల్లా, నరసరావు పేట జిల్లా, ఎన్టిఆర్ జిల్లా, విజయవాడ పట్టణం, తూర్పు గోదావరి జిల్లా, నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా, ఖమ్మం జిల్లా, నిర్మల్ జిల్లా, సూర్యపేట జిల్లా లలో నమోదు అయ్యి ఉన్నవి. చిల్లర సురేశ్ గతంలో గుంటూరు జిల్లా పిడుగురాళ్ల, లాలపేట్, కొత్తపేట్ పోలీసు స్టేషన్ లలో నమోదైన 6 కేసుల్లో జైలుకు వెళ్ళినాడు.

ఏ -1 చిల్లర సురేశ్ గతంలో శిక్ష వేసిన కోర్ట్ మరియు కేస్ ల వివరాలు

ఏ -2 బత్తుల రాజు పై రెండు తెలుగు రాష్టాలలో 09 కేస్ లు (గుంటూరు, నరసరావు పేట, బాపట్ల, ఎన్టిఆర్ జిల్లా, విజయవాడ, సూర్యపేట జిల్లాలలో నమోదు అయ్యి ఉన్నవి.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ద

- గ్రామాల అభివృద్ధికి గ్రామాల మౌలిక వసతుల కి రేవంత్ అన్న ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేయబోతుంది
- ప్రతి అభివృద్ధి పనులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ద్వారా నాయకుల ద్వారా జరగాలి
- పని చేయని అధికారులు ఉంటే మా దృష్టికి తీసుకవస్తే వారిని బదిలీ చేస్తాం
- ఇంచార్జి మంత్రి కొండా సురేఖ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
- హైదరాబాద్ లో ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశం పాల్గొన్న సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పజల హరికృష్ణ



అక్షర విజేత సిద్ధిపేట

మంగళవారం రోజు హైదరాబాద్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన నియోజకవర్గం ల అభివృద్ధి సమావేశం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిలుగా టీపీపీసీసీ ప్రెసిడెంట్,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మహేష్ కుమార్ గౌడ్, మంత్రి లు మాన్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ,మైనమ్ పల్లి హనుమంత రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా లో ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇంచార్జి లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి గ్రామ ప్రతి పల్లె అభివృద్ధి కై ప్రజల కు అవసరం ఉపయోగ పడే రోడ్లు,విద్యాలయాల పై, తాగునీటీ పైఇంకా మౌలిక వసతుల పై రేవంత్ ప్రభుత్వం భారీ గా నిధులు ఖర్చు చేయబోతుందన్నారు.

గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ద్వారా జరగాలని ఎవరైనా అధికారులు పని చేయని వారు మా ద్రుష్టి కి తీసుక వస్తే వారిని బదిలీ చేస్తామని గ్రామాల అభివృద్ధి,ప్రతి పల్లె అభివృద్ధి చేయాలనీ దృఢ సంకల్పం తో పని చేయాలని వారికి సూచించారు,అలాగే ముఖ్య అతిథులు గా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి దామోదర్ రాజానర్సింహ పాల్గొని గ్రామాల అభివృద్ధి పై దిశా నిర్దేశం చేశారు.



# మహిళలు అన్ని రంగాలలో ఎదగాలి : జిల్లా జడ్జి పద్మావతి

## మహిళలు స్వశక్తిగా ఎదగాలి : గైనకాలజిస్ట్ డాక్టర్ బండారి సుజాత
## ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మహిళలు అన్ని రంగాలలో ఎదుగాలని జిల్లా జడ్జి పి పద్మావతి అన్నారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షతనగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి .పద్మావతి మాట్లాడుతూ ఐద్వా మహిళా సంఘం పోరాటాలే కాకుండా మహిళలను చైతన్య పరచడంలో ముందుంటుందని అభినందించారు. మహిళాలకు ఉన్న సమస్యలను జిల్లా న్యాయ సలహా సంస్థలకు తెలియజేస్తే వారి సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తామని అన్నారు. మహిళలు చదువుల్లోనే కాకుండా పోరాటాలలో ముందుండాలని తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ బండారి సుజాత మాట్లాడుతూ మహిళలు స్వశక్తిగా ఎదగాలని సొంత నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని హితవు పలికారు. టెక్నాలజీని అందుపుచ్చుకొని మహిళా హక్కులను తెలుసుకొని ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఆడ మగ అనే భేదం లేకుండా పిల్లల్ని సమానంగా చూసినప్పుడే ఈ సమాజం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఉమెన్ వెల్ఫేర్ చైల్డ్ ఆఫీసర్ రసూల్ బి మాట్లాడుతూ మహిళల పై దాడులు జరిగితే సఖి సెంటర్ల ద్వారా ,అంగన్వాడీల ద్వారా సమాచారం అందించాలని అన్నారు. మహిళలకు సమస్యలు వస్తే ఈ టోల్ ఫ్రీ నంబర్లకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098,సఖి హెల్ప్ లైన్ 181 సమాచారం అందిస్తే పరిష్కారానికి కృషి చేస్తామని. అదేవిధంగా ఐద్వా ఇలాంటి సెమినార్లు అనేకంగా నిర్వహించి మహిళలలో చైతన్యం నింపాలని పొగిడారు. ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ స్విమ్మర్ పూర్ణ ఆకాశంలో సగం అమ్మలో సగంగా మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని వారందరూ ఐక్యంగా వారి సమస్యలపై పోరాటాలు చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులతో పాటుగా మహిళా జర్నలిస్టులను, ఆర్టిజన్, అంగన్వాడీలను ఆశలను సన్మానించడం జరిగింది. మహిళ పోరాట యోధురాల్ల చరిత్రను తెలపడం కోసం (రమాబాయి,సావిత్రిబాయి పూలే,ఝాన్సీ లక్ష్మీబాయి) చిన్నారుల వేషధారణతో పాటుగా ఆటపాటలతో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి సిరిపలింగం బృందం ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత,స్వర్ణలత రేణుకా,కళ,రేఖ,శ్రీదేవి,విమల,లక్ష్మీతదితరుల ం పాల్గొన్నారు.

# వెల్దండ నుండి ఖమ్మం బయలుదేరిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు



**అక్షర అక్షర విజేత**

కామ్రేడ్ రవి అన్నకు విప్లవ జోహార్లు

కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న వర్ధంతి సభకు వెలిదండ నుండి ఖమ్మం బయలుదేరిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ భూమికోసం భుక్తి కోసం శ్రామిక ప్రజల విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఆయన సభకు పోవటం అనేది కారణమని అన్నారు 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో గడిపిన ఆయన మరణించడం పీడిత ప్రజలకు తీరని లోటు అని అన్నారు ఆయన ఆశయాల కోసం మునుముందుకు పోవాల్సిన అవసరం మనపై ఉందని ఆయన ఇచ్చిన ఎర్రని నోచుకుపోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ మా శెట్టి అంజయ్య చింతమల్ల అంజయ్య అరుణోదయ జిల్లా నాయకులు గందు నాగేశ్వరరావు కమ్మటి వెంకటయ్య అలవాల శ్రీను సిహెచ్ నారాయణ మల్లేష్ భిక్షం కారంగుల నరేష్ ఆదూరి రాములు కోటయ్య బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

మంగళవారము కల్లెక్టేట్ వి సి హాలు నందు జిల్లా గ్రామీణ అభివ్రుది అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి ) కార్డును పొందవచ్చని తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా లో సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా ర్యాంపు , త్రాగునీరు, టై లెట్స్ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

. ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్య అధికారి వెంకట రావణ, డి సి ఎచ్ ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, సుపరింతెన్డేంట్ వినోద్, డి పై ఎం నర్సిములు, ఎ పై ఎం కమలాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఏర్గట్లలో నూతనంగా కెనరా బ్యాంకు శాఖ ప్రారంభం



**అక్షరవిజేత,ఏర్గట్ల**

: మండల కేంద్రం ఏర్గట్ల లో నూతనంగా కెనరా బ్యాంకు శాఖాను బ్యాంక్ ప్రతినిధి కెనరా బ్యాంకు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లింగ రెడ్డి బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి శ్రీనివాస్ ఎసై బి రాము , తహసీల్దార్ శ్రీలతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బ్యాకింగ్ ప్రోడక్ట్, గవర్నమెంట్ స్కిమ్స్, గోల్డ్ లోన్, క్రాప్ లోన్, హౌజింగ్ లోన్, కార్ లోన్స్ గురించి వివరిస్తూ అతి తక్కువ సమయంలో అందజేయడం జరుగుతుందనీ, ప్రజలు కేనరా బ్యాంక్ లో ఖాతాదారులుగా చేరి తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ స్టాఫ్ జగన్, రాకేష్ రెడ్డి కెనరా బ్యాంకు సిబ్బంది,గ్రామస్తులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బద్దం ప్రభాకర్, వెంకటేష్ గౌడ్, లింగ రెడ్డి, బ్రాహ్మయ్య, బాపులు,తదితరులు, పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్యశాఖలో మహిళా దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో మహిళా దినోత్సవాల వేడుకలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.రాజశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ వో రాజశ్రీ మాట్లాడుతూ మహిళలందరూ వారి వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వారికి కేటాయించిన విధులను, కుటుంబ బాధ్యతలను సమన్వయ పరుచుకుంటూ పని చేయడం చాలా గొప్ప విషయమన్నారు. అనేక బాధ్యతలు నిర్వహిస్తున్నందున పని ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ స్ట్రెస్ కు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కార్యాలయంలో పనిచేసే మహిళలందరినీ శాలువా , బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ డాక్టర్ నాగరాజు ,ఏవో రాజేశ్వర్, పి వో ఎన్ సి డి డాక్టరు సామ్రాట్ యాదవ్, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సుప్రియ, డి ఈ డాక్టర్ వెంకటేష్,డెమో నాగలక్ష్మి,సూపర్ ఇండెంట్ లు పద్మ,వినయ్ కుమార్ ,డిపిఓ విశాల,డిహెచ్ఈ లు ఘన్ పూ ర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,సందీప్,సుమ సృజన ,గంగామణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ సాంగ్వి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యం లో చలివేంద్రం ఏర్పాటు

**అక్షరవిజేత మామడ:**

మండలం లోని న్యూ సాంగ్వి పంచాయతీ ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనసూయ మాట్లాడారు. రోజూ రోజు కి పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా గ్రామస్థులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కారోబార్ వెంకటేష్, గ్రామస్థులు ఉన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి



అక్షర విజేత గజ్వేల్:

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం బావనందాపూర్ గ్రామంలో మంగళవారం రోజు భవనందాపూర్ గ్రామానికి చెందిన చింతకాయల భారతమ్మ,చిట్టమైన సౌందర్య ఇందిరమ్మ ఇళ్లకు మండల ఎంపీడీవో అశోక్ కుమార్,గ్రామ సెక్రెటరీ సత్యం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో రెండు కుటుంబాల ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని,ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దొంతి గ్రామస్తులు! మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో గత సంవత్సర కాలం పాటు పెండింగ్ ఉన్నటువంటి గత ప్రభుత్వము మంజూరు చేసిన బీటీ రోడ్డు దొంతి బస్టాండ్ నుంచి దంతాన్పల్లి వరకు మంజూరు అయింది కానీ దొంతి గ్రామము వరకు మాత్రం కృషిచేసి పూర్తి చేయించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు దొంతి టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని మాజీ మండల కోఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ,వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ లాయక్, ట్రెజరర్ గంగం నరేందర్ గుప్తా, వంజరి రాహుల్, కొత్త శ్రీనివాస్, బొడ్డు సుధాకర్ ,బుద్ధుల బిక్షపతి, గుర్రం శ్రీకాంత్ రెడ్డి ,గోత్రాల లక్ష్మీనరసయ్య, వరిగే కాంతం, పోతు కాని నరేష్, చాకలి దశరథ, జగిని చంద్రం, మంగలి బాలు, బుడిగే ఆంజనేయులు గౌడ్, కటికే శ్యాంసుందర్ , మరియు దొంతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్, కృష్ణ పోలీసుల దాడులలో ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



అక్షర విజేత కృష్ణ

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ నదిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్, కృష్ణ పోలీసులు దాడులు నిర్వహించి ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు వాటిలో లో ఒకటి ఇసుకతో ఉండగా మిగతా నాలుగు ట్రాక్టర్లు ఖాళీగా ఉన్నందున అన్ని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల ఓనర్స్ డ్రైవర్స్ పై కేసు నమోదు చేశామని కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ తెలిపారు.



# పాక్షికంగా అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలి

## ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

టీయూఎఫ్ఐడీసీ కింద విడుదల అయినా నిధులను డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీ పనులు పాక్షికంగా, అసంపూర్తిగా జరిగిన పనులను పూర్తి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్ అండ్ బి శాఖాధికారులకు సూచించారు. మంగళవారం నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్ బి శాఖాధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ కింద డివిజన్ కి కోటి రూపాయల చొప్పున మంజూరు అయినా నిధుల పెండింగ్ విషయం గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,ఇంచార్జి మంత్రి స్పందించి 2023 మార్చ్ పెండింగ్ లో ఉన్న టీయూఎఫ్ఐడీసీలో 38 కోట్ల రూపాయలు కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు పనులు నాణ్యతతో చేపట్టాలని,వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజా ఉపయోగం లోకి తీసుకురావాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ అన్నారు. నగరంలో రోడ్ మరమ్మతులు జరగడం లేదని గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నగరంలో గుంతలు పుడ్చాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ శ్రీమాన్ నారాయణ, డిఈ ప్రవీణ్,మునిసిపల్ డిఈ రషీద్,కాంట్రాక్టర్లు,అధికారులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ప్రమాదంలో కమాండెంట్ తోట గంగారాం మృతి

## తెలంగాణ సచివాలయంలో సీఎస్ఓ గా పని చేసిన గంగారాం నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు









అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి..

జిల్లా కేంద్రంలోని 17 వ పోలీస్ బెటాలియన్‌కు చెందిన కమాండెంట్ తోట గంగారాం (58) సోమవారం అర్ధరాత్రి లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన కమాండెంట్ తోట గంగారం తెలంగాణ సచివాలయంలో సీఎస్ఓ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ బేటాలియన్ కమాండెంట్ గా పనిచేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఒక అపార్ట్ మెంట్ లో అర్ధ రాత్రి డిన్నర్ చేసిన తర్వాత లిఫ్ట్ వద్ద వెయిట్ చేసిన గంగారాం. లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లడంతో మూడో ఫ్లోర్ నుంచి ఒకటో ఫ్లోర్ లో ఉన్న లిఫ్ట్ పై పడ్డాడు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని తాళ్ల సాయంతో గంటపాటు శ్రమించి తీవ్రంగా గాయపడ్డ గంగారాం ను బయటకు తీసి హుటాహుటిన ఆస్పత్రికి తరలించేలోపే గంగారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి, భార్య రేఖ, ఒక కొడుకు సతీష్ కుమార్ ఇద్దరు కూతుర్లు గౌతమి, మీనల్ ఉన్నారు.

**కమాండెంట్ గంగారం కు నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్..**

17 వ పోలిస్ బెటాలియన్ లో కమాండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న తోట గంగారామ్ ప్రమాదవశాత్తు లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏఎస్పి చంద్రయ్య, డిఎస్పి చంద్ర శేఖర్ రెడ్డి, 1 వ బెటాలియన్ కమాండెంట్ మురళీ కృష్ణ, 3 వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ ఫాష, 17 వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివ రావు, రాందాస్ మరియు బెటాలియన్ అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# చందుర్తి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ బెల్ట్ కార్యక్రమానికి శ్రీకారం

**మొన్న జిల్లెల పాఠశాల, నేడు చందుర్తి ప్రాథమిక పాఠశాలలో వాటర్ బెల్ కార్యక్రమం...**
**విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వాటర్ బెల్ ఆలోచనకు శ్రీకారం...**
**పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్న తల్లిదండ్రులు...**



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వాటర్ బెల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆ పాఠశాల ఉపాధ్యాయులు. మొన్న జిల్లెల పాఠశాలలో వాటర్ బెల్ కార్యక్రమాన్ని ప్రారంభించగా నేడు చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో పిల్లల్లో నీటి సమస్య ఏర్పడకుండా వాటర్ బెల్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఉపాధ్యాయులు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, బాలకిషన్ మరియు ఉపాధ్యాయ బృందం కలిసి పిల్లలకు వాటర్ బెల్ ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనారోగ్య సమస్యలకు పుల్ స్టాఫ్ పెట్టేందుకు తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఉపాధ్యాయులు చెప్పారు. సాధారణంగా ఉపాధ్యాయులు వచ్చామా.. పాఠాలు చెప్పామా.. వెళ్లామా అన్నట్టు ఉంటారు. కానీ ఇక్కడి ఉపాధ్యాయులు మాత్రం అలా కాదు. విద్య తోపాటు వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వాటర్ తాగకపోతే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని తెలుసు. అందుకే అలాంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రతిరోజు రెండుసార్లు పిల్లలతో వాటర్ తాగిస్తున్నారు. పిల్లలు ఇంట్లో కంటే ఎక్కువ సమయం స్కూల్లో గడుపుతుంటారు. అందుకే వారితో ఎక్కువ వాటర్ తాగించాలనే ఉద్దేశంతో స్కూల్ లో వాటర్ బెల్ పెట్టారు. ప్రతీ విద్యార్థి ఇంటి నుంచి స్కూలుకి వచ్చి తిరిగి ఇంటికి చేరే వరకు కనీసం 1 లీటర్ నీరు తాగాలని రూల్ పెట్టారు. అందుకు అవసరమైన చొరవ తీసుకుంటూ కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రతిరోజు రెండుసార్లు వాటర్ త్రాగేందుకు ఒక బెల్ కేటాయించారు. ఆ సమయంలో తరగతి గదిలోని పిల్లలందరూ పాఠశాల ఆవరణలోకి వచ్చి నీటిని త్రాగాల్సి ఉంటుంది. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందిస్తున్నారు. ఇక్కడి ఉపాధ్యాయులు పిల్లలకు చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి వాటర్ బెల్ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమని అంటున్నారు.



# వరి పంటలను- ఇరిగేషన్ ఆయకట్టు కాలువలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట**

వరి పంటలను ఇరిగేషన్ ప్రాజెక్టు-కాలువలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం పరిశీలించి క్షేత్రస్థాయి పర్యటనలను చేశారు.

మెదక్ జిల్లాలో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వరి పంటకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ శానాయపల్లి, పొడిచనపల్లి గ్రామాలలోని ఫతేనహార్ కెనాల్ ఆయకట్టు చివరి నీటిపారుదల వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు , కెనాల్ కాలువలు,ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యాసంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను పరిశీలించారు. బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. వ్యవసాయ అధికారులను, సంబంధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు, మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి..



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలోని గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన పోతరాజు గంగాధర్ (45) గత శనివారం ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. గంగాధర్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అకాల మరణం చందనంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య..



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణి చేసిన విప్...**



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కే ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి అద్దాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కంటి అద్దాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు. మన ప్రాంతలో రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పేద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు. కేజీవీబీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేపట్టి కంటి సమస్యలు గుర్తించి అద్దాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 338 మంది విద్యార్థులను గుర్తించి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేజీవీబి, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకొనే బాధ్యత ప్రభుత్వానిదని, రానున్న పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత, గణపురం**

గణపురం మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ కుమారుడు రాజేశ్వర్ గౌడ్ రచన వధూవరులను ఆశీర్వదించి నా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమంలో గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఎండి చోటే మియా, మామిండ్ల మల్లికార్జున్,బోనాల రాజమౌళి, మోటపోతుల శివశంకర్, సీనియర్ రిపోర్టర్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కొవ్వూరి శ్రీనివాస్ ,గుర్రం సదానందం, మహేష్, ఓదాకర్, ఎండి జానీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ వంటకాలు ప్రత్యేకమైనవి..

**మూడపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. మల్లేశం...**





**అక్షర విజేత, చందుర్తి /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

భారతీయ వంటకాలు ప్రత్యేకమైనవని మూడపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. మల్లేశం అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్. జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం "ఫుడ్ ఫెస్టివల్" ను ఘనంగా నిర్వహించారు. "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లో భాగంగా తెలంగాణ భాగస్వామ్య రాష్ట్రమైన హర్యానా రాష్ట్ర ప్రత్యేక వంటకాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మూడపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. మల్లేశం మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా నివసిస్తున్న భారతదేశంలో ప్రతి రాష్ట్రం ప్రత్యేక సంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో హర్యానా రాష్ట్రం యొక్క వంటలను పరిచయం చేయడం వలన విద్యార్థుల్లో ఉత్తర-దక్షిణ భారతదేశ సంస్కృతులను తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల్లో బాల్య దశ నుంచే జాతీయ సమైక్యత భావం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సాంప్రదాయ వంటకాల్లో భాగంగా విద్యార్థులు హర్యానా రాష్ట్రంలోని వివిధ వంటకాలతో పాటు తెలంగాణ ప్రాంత వంటకాలను కూడా తయారు చేసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జితేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏం. అనిత, కే. శ్రీదర్, బి. రాజు, ఎస్. రమేష్, హరిక, ప్రణవి, తదితరులు పాల్గొన్నారు.





# ట్విన్నింగ్ స్కూల్ ప్రాజెక్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు..

## పిఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాల సందర్శన






**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ట్విన్నింగ్ స్కూల్ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు తయారు చేసిన వినూత్న పరికరాలను పరిశీలించారు. అలాగే పాఠశాలను సందర్శించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులపై అవగాహన కల్పించి, డిజిటల్ తెరపై పాఠ్యాంశాలను వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం హన్మాజీపేట గ్రామంలోని సి. నారాయణరెడ్డి గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్, కొత్తూరి శ్రీధర్, రాచకొండ ప్రసాద్, రాకం రవి, బంటు వనిత, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.







# ఓవర్ స్పీడ్ ఇద్దరు విద్యార్థులు మృతి

**విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన బీటెక్ విద్యార్థులు**

**నార్సింగి మూవీ టవర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**

**కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా సిబిఐటి కళాశాలకు చెందినవారు**



**అక్షర విజేత రాజేంద్రనగర్**

గండిపేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదానికి ఓవర్ స్పీడ్ కారణంగా పోలీసులు పేర్కొన్నారు. వివేక్ రెడ్డి, హేం సాయి, శ్రీకర్, సృజన్, కార్తికేయ, హర్షవర్ధన్ అనే ఆరుగురు యువకులు గండిపేట్ పరిసర ప్రాంతంలో ఉన్న సిబిఐటీ ఇంజనీ రింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ ఆరుగురు విద్యార్థులు కారులో బయలు దేరారు. వేగంగా వెళ్తున్న క్రమంలో మధ్యాహ్నం 2.30 నిమిషాలకు కారు ఒక్కసారిగా అదుపు తప్పి నార్సింగి మూవీ టవర్ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తా పడింది.దీంతో కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఒకరు ఆసుపత్రిలో మృతి మిగతా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరూ గండిపేట కళాశాల నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయ్యింది. కారు డ్యామేజ్ అయిన తీరును చూసి.. విద్యార్థులు మితిమీరిన వేగంతో ఉన్నారని.. ఓవర్ స్పీడ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పుకు వచ్చారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువులో రాణించాలి...**
**విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్...**






**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.ఎస్.కె. మొబైల్ హెల్త్ బృందాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, జిల్లాలో మొత్తం 2,010 మంది విద్యార్థులు దృష్టి లోపంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. ఇందులో మంగళవారం జిల్లా వ్యాప్తంగా 338 కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని సరోజిని కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.రజిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కలెక్టర్ కంటి అద్దాలను అందజేశారు. అనంతరం విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మరియు పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



**అక్షరవిజేత మామడ:**

మండలానికి చెందిన అరవై తొమ్మిది మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు.మామడ మండలం ఆర్ అండ్ బి రోడ్డు భాగ్యనగర్ వయా శాంతీనగర్ తండా వరకు రూ. రెండు కోట్ల వ్యయం తో బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్య నారాయణ గౌడ్, బాపురెడ్డి, కొండ్రు రాజా రెడ్డి, మండల అధ్యక్షులు రంజిత్, మాజీ ఎంపీటీసీ నవీన్,గంగాధర్, నాయకులు లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వేంకటేశ్వర రావు, అర్జున్, సాయరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని అక్రమ రవాణా చేయుచున్న టిప్పర్లను పట్టుకున్న పోలీస్‌లు

**అక్షర విజేత గజ్వేల్:**

ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ రవాణా చేయుచున్న టిప్పర్లను ట్రాక్ మరియు జెసిపి ని పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, ములుగు పోలీసులు నిందితుల వివరాలు కేశమైన కరుణాకర్ తండ్రి బిక్షపతి,

కొంతం రమేష్ తండ్రి బిక్షపతి, కేశ బోయిన బాల నరసింహులు తండ్రి మల్లయ్య, గంగాలబోయిన ప్రవీణ్ తండ్రి నర్సింలు, ఉప్పరి నర్సింలు తండ్రి శివయ్య, అందరి నివాసం ములుగు మండల కేంద్రంపై అందరూ నిందితులు కలసి టిప్పర్ నెంబర్లు టిఎస్ 08యు ఫ్ -9613,టిఎస్ 36టి -6304,టిఎస్ 36టి 6304,టిఎస్ 36టి 7326,ఏపీ 23ఏ హెచ్ 9643 మోటార్ సైకిల్, ఒక జెసిపి



కలసి ములుగు గ్రామ శివారులో ఉన్న గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ వెనుక భాగంలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు ములుగు పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.ములుగు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూపోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం,గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com